ఫేమస్ ... ఎంస్ వారి.

# ధర్మజ్యోతి

1941



దివ్వెల సోమనాథశాస్త్రి



# ధర్మపత్ని

కథా సంగ్రహం

...ప్పుడే సూర్యోదయమవుతుంది. చిన్న యింటిలో ...క మంచంమీద శుష్కించిన దేహంతో ఒక అభాగ్య స్త్రీ ...డి మూల్గుతూవుంది. ఆమె మంచానికి దగ్గరగా ఆమె ...న్నారి పుత్రిక రాధ తాను ఆడుకొనే బొమ్మకు "మా ...మ్మకు నయంచేస్తే నీకు అరటిపళ్లు, కొబ్బరికాయలు యిస్తా" ...ని మ్రొక్కుతుంది. మంచంమీద మూల్గుతున్న రాధ తల్లి ... దృశ్యంచూచి కళ్లనీళ్లు పెట్టుకుని "చిట్టితల్లీ నాకు నయం ...సేది పెద్ద దేవుడమ్మా" అని చెప్పింది.

అమ్మ మాటలు వినీ వినడముతోనే రాధ లేచి ...బిరా ఆలయానికి వెళ్లింది. ఆలయం అంతా ప్రశాంతంగా ...ంది. బాలిక రాధ వడివడిగా దేవుని సమీపానికి వెళ్లింది.



శాంతకుమారి

రాధ వెళ్లేసరికి ఆలయంలో—
దేవదాసి శ్రీదేవి చేతులుమోడ్చి భ...
పురస్సరంగా సంతాన భిక్ష— తనకో
బిడ్డను ప్రసాదించమని ప్రార్థిస్తూవుంది
ఆప్రక్కనే రాధ కూడా నిలబడి త...
అమాయకపు మాటలలో "అమ్మ...
నయం చేశావంటే నీకు అవీ యి...
తెచ్చిపెడతానంటూ ప్రార్థించడం మొదలుపెట్టింది.

రాధ పిలుపు భగవంతుడు విన్నాడో లేదో కా...
శ్రీదేవి మాత్రం విన్నది. అంత లేతప్రాయపు బాలిక,
నీళ్లు రాలుస్తూ తల్లి ఆరోగ్యంకోసం ప్రార్థిస్తూవుంటే మో...
రాతిహృదయం చలించదు? శ్రీదేవి ప్రేమతో కదలిపోయి...
రాధను ... దగ్గరకు తీసుకుని "చిట్టి...
వీరా అమ్మకు నయమౌతుంది ...!" అంటూ బు...

రాధ ముఖం వికసించింది. శ్రీదేవి మాటల...
దేవుని మాటలుగా తీసుకుందో యేమోగాని, తనతో వచ్చి
తన తల్లికి యీ దేసంగతి చెప్పమని బ్రతిమాలింది రాధ. శ్రీదే...
సరే అని ఆమెతో వెళ్లింది.

ఆ చిన్న గదిలో యిరుగమ్మలక్కలు చేరారు. అ...
మంది అనేకవిధములుగా మాట్లాడుతూ వున్నారు — రా...
తల్లిమాత్రం యింక కొద్ది ఘడియ...
కన్న యెక్కువ బ్రతుకు తుంద...

దైవంగా పరిగణిస్తూ రావాలో ఆ సంగతులు అన్నీ అతిచక్కగా బోధ చేస్తూఉండేది.



కుటుంబరావు

రాధ, బుద్ధులలో,— తెలివి తేటలలో,— వయసులో — పెద్దది ఔతూంది. ఆమెకు విద్యాలయంలో మోహనుని మైత్రి కుదిరింది. ఆ స్నేహం చివరకు ప్రేమగా పరిణమించింది. వీరు పెరిగినతరువాతకూడ అవకాశం వున్నపుడు వొకరినొకరు కలుసుకుంటూ వుండేవారు.

శ్రీదేవి యిది గ్రహించింది. అనుభవంగల శ్రీదేవి "చిన్ననాటి నమ్మకాలు పెద్దలైన తరువాత నిలుస్తవో నిలువవో చెప్పలేం" అంటూ వుండేది. కాని మోహనుని ప్రేమమీద రాధకు అపారమైన విశ్వాసం. రాధ అతనికి తన హృదయాన్ని అర్పణచేసింది.

కవి హృదయం సంపాదించుకున్న మోహనుడు, ఒకనాడు రాధతో ఆలయానికి వెళ్లి, దేవుని సమక్షాన, "రాధ నా ధర్మపత్ని" అని ప్రమాణం చేశాడు. "యిదే మన వివాహం" అన్నాడు. రాధ హృదయం సంతృప్తిపడ్డది.

ధనాశాపరుడు, దురహంకారి మోహనుని తండ్రి, కుమారునకు విపరీతమైన కట్నం వచ్చే సంబంధం స్థిరపరచి, వివాహం చేయ





కాంతకుమారి - హనుమంతరావు

నిశ్చయించాడు; కాని మోహనుడు అంగీకరించలేదు. దీనితో తండ్రి గర్వానికి భంగం కలిగింది. అతడు యీ అవమానాన్ని భరించలేక "నామాట వినకపోతే నాయింట వుండవద్ద"ని గద్దించాడు.'

◆ ◆ ◆

ఆ ఊరిలో ఆనందరావు పేరు విననివారు ఉండరు. పేరునకు సంఘసంస్కర్త. మహిళా సంఘాన్ని కూడా స్థాపించాడు. కాని యథార్థంలో అతడు గోముఖవ్యాఘ్రం. స్త్రీలను అవినీతిపథానికి యీడ్వడమే అతనిపని;—తన విలాసభోగాలే ప్రధానంగా జీవిస్తాడు. ఉన్నతకుటుంబంలో భేదాభిప్రాయాలు తెచ్చి భార్యాభర్తలను విడదీసి, అమాయిక హృదయుడై, లీల అనే స్త్రీని తీసికొనివచ్చి ఆమె శీలాన్ని నాశనంచేసి నడిసముద్రంలో విడువడానికి సిద్ధంగావున్నాడు. యిటువంటి పయోముఖవిషకుంభం ఆనందరావు, రత్నాన్ని ఒక ఆయుధంగా వినియోగించుకోవడంలో వింత లేదు.

రత్నం, శ్రీదేవిని వదలలేదు. తన్ను మెచ్చి ఆనందరావు మేకతోలు కప్పుతాడనో యేమో రత్నం,— రాధను ఆనందరావుకు అర్పించమని అనేకవిధాలా ప్రోత్సహించింది. శ్రీదేవి "ఛీ" అంటూ నానా ఛీవాట్లూ పెట్టి యింక తన గడపతొక్కవద్దన్నది.



భానుమతి - హనుమంతరావు

రక్తం పగబూనింది. ఆనందరావుకు శ్రీదేవి పూర్వాశ్రమ విషయంఅంతా చెప్పివేసింది. ఆనందరావు మోహానుని తండ్రికి ఆసంగతి ముట్టించాడు. దానితో పరిస్థితులన్నీ తారుమారైనవి.

మోహానుడు ధనవంతులయింటి బిడ్డ, యింగ్లీషుచదువు చదివిన ఉమను వివాహం చేసుకున్నాడు. ఉమ యేమో మధురస్వప్నాలతో, పుస్తకజ్ఞానంతో భర్తయింట పాదం పెట్టింది. కాని ఆమెకు భర్త హృదయమాత్రం లభింపలేదు. అతని ధోరణి కొంతవరకు ఆమెకు అగమ్యగోచరంగా కనుపించింది. ఆమె యింక భరింపలేక భర్తవైఖరిని విమర్శించింది. యథార్థం తెలిసికొని "అటు ప్రేమించిన రాధను వదల్చి, యిటు ప్రేమించని నన్ను యెందుకు పెళ్ళిచేసుకోవడం? ఒకేమారు యిద్దరి గొంతులు కోయడమా?" అంటూ తిరగబడింది. ఆమె ఆధునిక సంస్కారహృదయం యీ అన్యాయాన్ని భరింపలేకపోయింది. ఉమ ప్రతీకారవాంఛతో మహిళాసంఘపు ఆనందరావు వలలో చిక్కింది. "స్త్రీలకు హక్కులు" పేరిట మోహానునిమీద ఉపన్యాసంద్వారా దండయాత్ర చేయించడానికి అతడు ఉమను ప్రోత్సహించాడు. యిది తెలిసి మోహానుడు ఆమెను వారింపజూచాడు, కాని లాభంలేకపోయింది. ఏమయినా



బేబి లక్ష్మి

పతితమైన అభాగిని లీల,-తన వలెనే మరొకయువతి కళంకిత కాబోతున్నదని గ్రహించి, "ఉమా, జాగ్రత్త సుమా" అని హెచ్చరించింది. అప్పటికే నిర్ణయం కావడమువల్ల ఉమ ఉపన్యసింపక తప్పిందికాదు.

ఉపన్యాసానంతరం ఉమను ఆనందరావు స్తుతింపనారంభించాడు. స్త్రీలను పొగడుటతో వశ్యం చేసికోవచ్చునని అతని నమ్మకం. కాని ఆనందరావు యెత్తులు సమయానికి లీల ఉమకు అందజేసింది. అందువల్ల ఉమ మానభంగము జరుగకముందు ఆ బోనునుంచి బయటకు మరింది.

కాని దుష్టుడు ఆనందరావు, పంజరంనుంచి పక్షి జారిపోడానికి లీల ఉత్తరమే కారణం అని గ్రహించాడు. లీలను కాల్చేసేడు.

ఇదే సమయానికి మోహానుడు ఉమకోసం పరుగున వచ్చాడు. ఉమ యెక్కడ అని ఆనందుని అడుగ అతనుచూపిన గదిలోకి వెళ్లాడు. అదే లీల పడివున్న గది. మోహానుడు గదిలో అడుగుబెట్టిన వెంటనే తలుపుబిగించి, పోలీసులను రప్పించి, హత్యానేరం మోహానుని మీద వేశాడు.

పాపముపండితేనేగాని దుష్టుని తృష్ణతీరదు. అతడు యింకా రాధను వాంఛిస్తూనేవున్నాడు. ఎలాగైనా ఆమెను వశపరచుకోవాలి.





భానుమతి

...కం యెవ్వరికీ లేదు.

యింతలో రాధ, శ్రీదేవిని ...దుకులాగుతూ "అమ్మా అమ్మా, ...ం నెమ్మదౌతుందటే, లేవవే" ...టూ మంచం దగ్గరకు వచ్చింది. ...దనలోవున్న తల్లి హృదయం, ...కు-పోయింది. అక్కడ ఉన్నవారంతా జాలి మాటకు ...ట్లాడేవారేగాని తన అనంతరం ఆ అమాయకపు బాలికలు ...శయం యిస్తానన్నవారు వొక్కరూ కనబడలేదు.

శ్రీదేవి, పరిస్థితులు గ్రహించింది. ఈ క్షణమో, మరు ...ణమో యీలోకాన్ని వదలే రాధ తల్లికి శాంతినిచ్చేది, — ... భావిబాధ్యతయే అని గుర్తించింది. పైగా పిల్లలు ...లు అంటూ కలతపిస్తూవున్న తనకు యిదొక అవకాశం.

కాని యెంత అవసానదశలోవున్నా, చూస్తూ చూస్తూ ...మార్తైను వేశ్యకు యీతల్లియివ్వడానికి అంగీకరిస్తుంది?— ...లమలమాడి చచ్చినసరే నీకు నేనివ్వను, నాబిడ్డ సంసారి ...వాలి," అన్నది తల్లి. "రాధను పెంచి పెద్దదానినిచేసి పెళ్లి ...సే భారం నాది" అని వాగ్దానం చేసినమీద, రాధను శ్రీదేవికి అభాగ్య మాత వొప్పగించి అసువులను బాసింది.

రాధ, శ్రీదేవి గృహానికి వచ్చి నది మొదలు, శ్రీదేవి ప్రవర్తన అంతా



హనుమంతరావు

మారిపోయింది. ఆపినీతి వృత్తికి తెగ శరీరాన్ని అమ్మే నీచవ్యాపారాన్ని కట్టిపెట్టింది. ఉన్న దానితో తృప్తి పడుతూ రాధను పెంచి పెళ్లి చేసి ఆ సుఖస్తూవుండగా చూచి ఆనందిం డమే తన జీవితాశయంగాను, ప మావధిగా పెట్టుకుంది. కాని శ్రీదేవిలో యిటువంటి మార్పురావడం— ఆమె యింట పనిచేసే దా రత్తానికిమాత్రం యిష్టం లేదు.

పాత పద్ధతిలో ఒకనాడు విటుడువచ్చి తలుపుతట్టగా అతనివద్ద వొకటి రెండు రూపాయలు కాజేసి రత్తం అత తలుపు తెరచింది. వచ్చినవాళ్లకు "బాబూ భోగవాళ్లం అంత అలుసుగా చూడకండి, వాళ్లూ మనుషులే; వాళ్లక్కూ హృదయముంది" అని బుద్ధిచెప్పింది. శ్రీదేవి ఈ అఘాయిత్యాన్ని సహించలేక ఆవెంటనే రత్తాన్ని తన యింటినుంచి వె గొట్టింది.

ఆ గ్రామంలోనే వుండి కొత్తజీవనం గడపుదామంటే వీలులేదు. శ్రీదేవి మరొక నగరంచేరి రాధను పాఠశాలలో చేర్పించి విద్యాబుద్ధులు నేర్పింప మొదలుపెట్టింది. అంతతో తృప్తిపొందక శ్రీదేవి సాయంసమయాలలో తానే స్వయంగా రాధకు పతివ్రతల కథలూ, స్త్రీ విన హీనంతరము, స్త్రీ, పతినే మొ





పెద్దాపురం రాజా

ఇప్పుడు అతనికి ఒక సదవకాశం: "మోహానుడు విడుదల కావాలంటే నీవు ఒంటరిగా నా దగ్గరకు వస్తే ఒక రహస్యం చెపుతా"నంటూ కబురు చేశాడు.

ఆనందరావు దుర్మార్గుడని రాధ ఎరుగును. ఐతే భర్త విడుదల?—ఆయన విముక్తి కోసం తాను ఏ పనినైనా చేయవచ్చునన్న నమ్మకం రాధకు వుంది, మోహానుడు లేని ప్రపంచం తనకు లేదు. అందువల్ల రాధ ధైర్యం వహించింది. ఆ దుర్మార్గుని యింటికి వెళ్లింది.

ఆనందరావుకు రాధను పొందవలెననే అభిలాషయే గాని మోహానుని విడిపించవలెనన్న అభిలాష ఏములో వుంటుంది! అతడు 'యీ చీటి నీ భర్తను కాపాడగలదు' నీవు నాకు లొంగిపోతే నేనీ చీటి యిస్తా, లేకపోతే దీన్ని నీ ముందటనే చించివేసా" నంటూ బెదరించాడు.

భర్త క్షేమం భార్యకు ప్రధానం. దానికి సమానంగానే తన శీలంకూడా ప్రధానం. రాధకు యేమీ తోచలేదు. కాని ఆమె ముఖంలో మాత్రం ఒకవిధమైన యేదో నిర్ణయం లీలగా కనబడుతూ వుంది.

చివరకు! ఆమె 'సరే' అని అంగీకరించింది. అతడామెమీదికి పడబోతూ

వున్నాడు. మరో క్షణం దాటితే, —తన శీలంధ్వంసమౌతుంది.

ఆపైన ఆనందరావు ఆచీటిని తనకు యిస్తాడని మాత్రం యేమిటి నమ్మకం? కర్తవ్యం!

ఈ పరిస్థితులలో రాధ తన శీలాన్ని కాపాడుకో గల్గిందా?

భర్తను మరణదండన నుంచి రక్షింప గల్గిందా?

ఆనందరావు పథకం పండిందా?

??? యీ ప్రశ్నలకు సమాధానం తెరమీద చూడండి!



# పాటలు

(* ఈ గుర్తుగల పాటలు "ఓడియన్" రికార్డులలో వినండి)

## శ్రీదేవి

లాలీ ముద్దులకృష్ణా - జయలాలీ మోహనకృష్ణా
లాలీ నందకిశోరా - అతిలావణ్య శుభాకారా॥ లాలీ॥
మాయాపూతన జీవితహారీ - మండిత గోకులశౌరీ
లీలామానవవేషా - లాలీయదుకుల భూషా॥ లాలీ॥

## బడిపిల్లలు

ఆనంద మానంద మాయెగా - మన మోహనుడు పెండ్లికొడుకాయెగా
మన రాధమ్మ పెండ్లికూతురాయెగా॥ ఆ॥
రాధా, మోహనులు పెండ్లాడారుగా - లాడూ జిలేబీలు కూడాయెగా
కొండా చక్కెర పాలు కలిశాయిగా॥ ఆ॥

## * శ్రీదేవి—చిన్నరాధ—రాధ

సతిరో సతియా॥ సతి॥
పతిని దైవమని భావించిన॥ సతి॥
ఆపదగానీ సంపదరానీ - ఆదరింపనీ అలుక జెందనీ
అణుకువతో పతిననుసరించు॥ సతి॥
సీతా, సావిత్రీ, అనసూయల జీవిత చరితలే
ఆదర్శములని నీతితోడ పతి ప్రీతి జేయు॥ సతి॥

## * రాధ—మోహన్

పాహిమాం పాహిమాం కృష్ణ - పరమపురుష పాహిమాం
భవబంధరహిత వ్రజపారిజాత - బలభద్ర సహిత పాహిమాం॥

ముగ్ధగోపికా మానసచోరా - మురళీధర భువనాధారా
స్నిగ్ధ ఘనశ్యామాంబర వనమాలీ శిఖిపింఛమౌళీ - కృష్ణా శిఖిపింఛమౌళీ॥ ము॥

ప్రేమరసమును సేవింపుమా - ఇక బ్రతుకు శాశ్వతమా
ప్రేయసి కౌగిలిబంధములోనే - బ్రహ్మానందము గనుమా
వేగమే రారా గోపకిశోరా - విరహార్తను నీదరిశనమీరా
జాగు చేసిన సహింపగలనా - జాలిచూపుమురా మాధవా
ప్రణయ గీతికే పాడుచూ - మది పరవశముతో నాడుమా
యుగములనెల్ల క్షణములజేయుమా—
జాగుజేసిన సహింపగలనా - జాలిచూపుమురా
మాధవా జాలిజూపుమురాధా దాసిపై॥

రాధ—మోహన్

ఈజగతిని ప్రేమకు సమమగు
వస్తువుకలదా॥ ఈ॥

వెన్నగావించు మానసము - వెన్నెలను జేయుజీవితము
త్రిజగన్నుతి గూర్చునుగాదా - ప్రేమకు సమమగు వస్తువుగలదా॥ ఈ॥
మాలికలజేయు సర్పములన్ - డోలికను జేయు కల్పలతన్
ధవళాలను బ్రోచునుగాదా - ప్రేమకు సమమగు వస్తువుగలదా॥ ఈ॥

* రాధ

పూవులుకోతామా స్వామికి పూజలుచేతామా॥
దవ్వులనున్న కోరికలన్నీ దాపునజేర్తామా
జేరిచి ధన్యులమౌదామా॥ పూ



# ధర్మపత్ని

* ఉమ

అనురాగము లేకా ఆనందము ప్రాప్తించునా॥ అను॥

వనమున తనపతి, సరసము లేరక – సౌఖ్య మనుభవించునా॥ అను॥

కలువల రేనీ కరములు సోకక – కలువలు వికసించునా॥ అను॥

* మోహన్

చకోరమా చకోరమా – సంతసింపుమా శశియుదయించెను

సుఖింపగా సమయమిదే – చూరగొమ్మదే జ్యోత్స్నాసారము॥ చ॥

ర్తింపుమా వినువీధిన్ – తారకావళుల్ తలలు వంచగా॥ చ॥

* ఉమ

నిలునిలుమా నీలవర్ణా॥ నిలు॥

ఈ లలిత నికుంజములన్ రమింతు॥ నిలు॥

జఘనభారమున సాగవు పదములు॥ ని

జలజగంధమున స్వాగతమొసగెడి

మలయసమీరుని మన్నింతుము॥

* బేబి—విమల (యింకా యితరులు

మంగళమిదే మారాకారా – మంగళం శ్రీ సీతామనో

సూర్యవంశ కలశాంబుధిసోమ – సుధామధురనామా

ఆర్యవినుత జయహారతి గైకొని –

ఆశీస్సులనిమ్మా॥

# ధర్మపత్ని

ఆది దేవునకు ప్రోగతులిడి మన - అజ్ఞానంబును హరియింతామా॥ ధ్రు॥

## రాధ — మోహన్

మనమే కాదా ధన్యులమనగా - మనసుఖ మెవరికైన గలదా॥ మన॥
మానస ధనమును దోచిన దెవరో - మనసే పాథము చేసిన దెవరో
మంత్రించినదో దెలియును గాదా - నీవే రాధా, నీవే మోహన్
రాధే - మోహన్, - మోహన - రాధా॥
మన॥

## రాధ

నోచిన నోములు ఫలించెగా,
సంకోచములన్నియు సమసెను నేటికి॥
ఎంతెంతటొ సంతోషమా, కాంతునిజూచి సుఖింతును గా॥ నో॥

## * రాధ

మనమా మనమా మమతను విడుమా
దైవము పతిగని హాయిగ మనుమా॥
మనమా॥
ములే గతి యనుకొనుమా - భారములన్నియు పతి వేయుమా
నీ కదియే సుమ్మా॥
మనమా॥

## * తాయి

చిన్నల భిన్నల వదినే - మా అన్న సధర్ముడు వదినే॥ వ॥
అన్యాయముగా అలయింపకుమా॥
వ॥
అన్నము పున్నము నరయుదుసుమ్మా -
అనాథ నైనని అరడి సేయకుమా॥
వ॥

